ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -160 పేజీలు - 08 వెల - 04/- సోమవారం 31 మార్చి 2025



# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు



**ముంబై :** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్-10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది.భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది.రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు.సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది.ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని' హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.

రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జ్యూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.

భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎఒ కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

# అవినీతి ఆరోపణల కేసు.. 16 ఏళ్ల నిరీక్షణ..
# నిర్దోషిగా హైకోర్టు మాజీ జడ్జి

**చండీగఢ్:** అదొక పదహారేళ్ల క్రితం కేసు.. అందులోనూ హైప్రొఫైల్ కేసు. ఒక జస్టిస్ తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి సుదీర్ఘకాలం వేచి చూసిన కేసు. హర్యానా జడ్జిగా పని చేసిన జస్టిస్ నిర్మలా యాదవ్.. భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే కేసు. అయితే ఆ కేసు సుదీర్ఘంగా విచారణ చేసింది సీబీఐ. చివరకు ఆ కేసులో నిర్మలా యాదవ్ ఎటువంటి తప్పుచేయలేదని తేలడంతో ఆమెకు బిగ్ రిలీఫ్ లభించింది. తాజాగా సీబీఐ కోర్టు.. ఆమెను నిర్దోషిగా తేల్చి తీర్పును వెలువరించింది. 2008 జరిగిన ఈ కేసులో తీర్పు తనకు అనుకూలంగా రావడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ఈరోజు(శనివారం) సీబీఐ కోర్టుకు హాజరైన ఆమె.. తీర్పు తర్వాత మాట్లాడారు. తనకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని, అందుకే ఇంతకాలం ఓపిక పట్టిన దానికి ప్రతిఫలం లభించిందన్నారు.

**ఒక జడ్జికి ఇవ్వబోయి.. మరొక జడ్జికి క్యాష్ డెలివరీ**

ఆ ఇదర్దు జడ్జి పేర్లు ఇంచుమించు ఒకే మాదిరి ఉంటాయి. ఒకరు నిర్మలా యాదవ్ అయితే మరొకకే నిర్మలాజిత్ కౌర్.



అయితే హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్ బన్సాల్ క్లర్క్.. ఓ రూ. 15 లక్షల నగదును ప్యాక్ చేసుకుని నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు విచారణలో తేలింది. తాను ఇవ్వాల్సింది జస్టిస్ నిర్మలాజిత్ కౌర్ కని కాకపోతే పొరపాటున జస్టిస్ నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు ఆ ప్యాక్ తీసుకెళ్లిన అప్పటి క్లర్క్.

**రోజుల వ్యవధిలో ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు**

ఈ కేసుకు సంబంధించి 2008, ఆగస్టు 16వ తేదీన ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఆ తర్వాత మళ్లీ ఓ కీలక మలుపు తీసుకుంది. అప్పటి యూనియన్ టెర్రిటరీ జనరల్ ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ ఆదేశాలతో ఆ కేసును సీబీఐకి బదిలీ చేశారు. దాంతో 12 రోజుల వ్యవధిలో సీబీఐ మరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**2009 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభం**

జస్టిస్ నిర్మలా యాదవ్ పై వచ్చిన అవినీతి ఆరోపణల్లో దర్యాప్తు చేపట్టేందుకు తమకు అనుమతి కావాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్టుకు విజ?ప్తి చేసింది సీబీఐ. దీనికి అనుమతి లభించడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ పై విచారణ చేపట్టింది సీబీఐ. 2011లో ఆమెపై చార్జిషీట్ నమోదు చేసింది సీబీఐ. దీనిలో భాగంగా మొత్తం 84 మంది సాక్షులను పేర్లను నమోదు చేసింది. ఇందులో 69 మందిని విచారించిన సీబీఐ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను తిరిగి విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే 10 మంది కీలక సాక్షులను మళ్లీ విచారించారు. చివరకు ఆ రూ. 15 లక్షల కేసులో జస్టిల్ నిర్మలా యాదవ్ పాత్ర ఏమీ లేదని తేలడంతో ఆమె నిర్దోషిగా నిరూపితమయ్యారు.

# అదృశ్యమవుతున్న బస్టాప్‌లు



సిలికాన్ సిటీ బెంగళూరులో వింత ఘటన జరిగింది. ఎప్పుడూ జనాలతో రద్దీ ఉండే ఓ బస్టాప్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయింది. హఠాత్తుగా ఇలాంటి విచిత్రమైన ఘటన జరగడంతో రోజూ అక్కడొచ్చి బస్సెక్కే ప్రయాణీకులు ఆశ్చర్యపోతున్నారు. రోడ్డుపై బస్టాండ్ కనిపించకుండా పోయిందని తెలిసి నోరెళ్లబెడుతున్నారు. ఇందుకు కారణమేంటో తెలియక భయాందోళనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎందుకంటే కేవలం ఒక్క బస్టాప్ మాత్రమే కాదు. సిటీలో చాలాచోట్ల బస్టాండ్లు ఒకదాని తర్వాత మరొకటి మాయమైపోతున్నాయి మరి.

**బస్టాండ్లనే ఎత్తుకెళ్తున్నారు..**

చాలా ప్రాంతాల్లోలాగే బెంగళూరు కూడా బైక్ దొంగతనాలు, పిక్ పాకెటింగ్, ఇళ్లలో దొంగతనాలు సర్వసాధారణంగా జరుగుతుంటారు. కానీ, ఇప్పుడా జాబితాలోకి బెంగళూరు లోని బస్ స్టాప్ కూడా చేరింది. విచిత్రంగా బస్టాండ్లపై కన్నేసారు బెంగళూరు దొంగలు. కార్పొరేషన్ నిర్మించిన అనేక బస్ షెల్టర్లను ఒకటొకటిగా లేపేస్తున్నారు. నిత్యం జనాలతో నిండి ఉండే ప్రాంతాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకోవడమే అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వరస బస్టాప్ దొంగతనాలపై కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్‌కు, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బస్ షెల్టర్ల విషయమై త్వరగా దర్యాప్తు చేయాలని కోరారు.

**తొలి హైటెక్ బస్ స్టాప్ మాయం..**

విజయనగరంలోని గోవిందరాజనగర్ వార్డులో అనేక బస్ స్టాప్‌లు అదృశ్యమయ్యాయి. లేఅవుట్ లోని 14వ కూడలిలో సర్వజ్ఞ స్కూల్ ముందు ఉండే బస్ షెల్టర్ కూడా మాయమైంది. ఈ బస్ షెల్టర్‌ను ఐదు సంవత్సరాల క్రితం రూ.16 లక్షల రూపాయల ఖర్చు చేసి నిర్మించారు. నగరంలో నిర్మించిన మొట్టమొదటి హైటెక్ బస్ షెల్టర్‌గా కూడా ఇది ప్రసిద్ధి పొందింది. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 200 బస్సులు తిరుగుతాయి. ఎప్పుడు ప్రయాణీకులతో రద్దీగా ఈ బస్టాప్ దాదాపు నెల రోజుల క్రితం అకస్మాత్తుగా అదృశ్యమైంది. విలువైన కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, ఇనుప వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా, ఆదిచుంచనగిరి ఆట స్థలం సమీపంలోని మరో రెండు బస్ షెల్టర్లు కూడా కనిపించకుండా పోయాయి. బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణీకులు ఎండకు, వానకు నిలబడుతూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు..



**న్యూఢిల్లీ:** సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్'ను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా.. ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు




రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు. ఈ-టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృథా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

## భారీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌గఢ్:** మరో భారీ ఎన్‌కౌంటర్‌తో ఛత్తీస్‌గఢ్ ఉలిక్కిపడింది. సుక్మా జిల్లాలో ఈ ఉదయం ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ఇప్పటిదాకా 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. సుక్మా-దంతేవాడ సరిహద్దులో ఉప్పనల్లి వద్ద గోగుండ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లింది. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. ఘనటలో ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే.. గత మూడు నెలల్లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 100 మంది దాకా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంద్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా(%ఖుఅనెవతీ జుఅషెశీబత్‌వతీ%) ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్(%ాజూవతీఫ్అశీఅ ఖుస్త్రుతీ%) పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆపరేషన్ కగార్ చర్యను ఖండిస్తూ మావోయిస్టులు స్పందించారు. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటీ అధికార ప్రతినిధి మోహన్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ దాడులతో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మావోయిస్టులు, ఆదివాసీలను కలిపి మొత్తం 78 మందిని హతమార్చారని అందులో పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు ఎన్‌కౌంటర్లు జరిగాయి.. ఎంతమంది చనిపోయారు.. వారి వివరాలను తెలుపుతూ మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటీ అధికార ప్రతినిధి మోహన్ లేఖను విడుదల చేశారు. పోరాటం విషయంలో రాజీపడబోమని వెల్లడించారు. మావోయిస్టుల ప్రభుత్వ హత్యలను ఖండిస్తూ ఏప్రిల్ 4వ తేదీన బీజాపూర్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ లేఖ విడుదలైన మరుసటిరోజే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం.

ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com


నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -160 పేజీలు - 08 వెల - 04/- సోమవారం 31 మార్చి 2025

# పేదరికం లేని సమాజం కోసమే
# పీ-4 కార్యక్రమం

-పథకం కోసం 30 లక్షల కుటుంబాలు గ్రామ సభలు ద్వారా ఎంపిక.
-గత ప్రభుత్వం వ్యాపార సంస్థలను వాటాలు అడిగితే.
-మేము ప్రజల ఎదుగుదల కోసం సహకరించమని అడుగుతాం.
-అమరావతిలో నిర్వహించిన పీ-4 పథకం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.




**అమరావతి ఆంధ్ర ప్రగతి మార్చి 30:**
పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకే పీ-4 కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జీరో పేదరికం సాధించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం "జీరో పావర్టీ పీ-4 మార్గదర్శి-బంగారు కుటుంబం" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పి-4 పథకం అంటే డబ్బులు ఇచ్చేయడం కాదని, పీ-4 అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్ తో అభివృద్ధి సాధించడమని అన్నారు. ఈ పథకం కోసం 30 లక్షల కుటుంబాలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేశామని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వ్యాపార సంస్థలను వాటాలు అడిగితే...కూటమి ప్రభుత్వం అట్టడుగున ఉన్న ప్రజలకు తమ ఎదుగుదలలో వాటాలు కల్పించమని అడుగుతోందని అన్నారు. ఆదివారం సాయంత్రం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించి, లోగోను ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ " సరిగ్గా ఏడాది క్రితం నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ కార్యక్రమంలో పాల్గొన్నాం. తెలుగు ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనేదే మా ఇద్దరి ఆకాంక్ష. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూడా కూటమిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కనుకే 164 శాసనసభ స్థానాలు, 21 పార్లమెంట్ సభ్యులను గెలిచాం. ప్రజలే కనుక అండగా నిలబడకపోతే ఇంతటి ఘన విజయం సాధ్యమయ్యేది కాదు. వందమందికి పైగా చనిపోయారు మిగతా 6లో...

## ప్రస్తుత పరిస్థితుల్లో హార్డ్ వర్క్ కాదు
# స్మార్ట్ వర్క్ కావాలి

వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం కళ తప్పింది: చంద్రబాబు

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉగాది వేడుకలు



**ఆంధ్ర ప్రగతి మార్చి 30:**
ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సృష్టించిన సమస్యలను తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. వైసీపీ పాలనతో ఆంధ్ర రాష్ట్రం కళ తప్పిందని ఆయన అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్నీ చిక్కుముడులేనని, వాటిని ఒక్కొక్కటిగా విప్పుతున్నామని చెప్పారు. ప్రజలు ముందు అనే నినాదంతో తమ సర్కారు ముందుకు వెళుతోందని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను సమన్వయం చేస్తూ అడుగులు వేస్తున్నామని తెలిపారు.
ప్రస్తుత పరిస్థితుల్లో హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ అవసరం ఎక్కువని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు తాను సెల్ ఫోన్, ఐటీలను ప్రోత్సహిస్తే చాలామంది విమర్శించారని గుర్తుచేసుకున్నారు. సెల్ ఫోన్ తిండి పెడుతుందా అంటూ కామెంట్లు చేశారన్నారు. ఇప్పుడు ఇంట్లో కూర్చుని సెల్ ఫోన్ ద్వారా ఎన్నో పనులు చక్కబెట్టుకునే వీలు కలుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వివిధ సర్టిఫికెట్ల కోసం గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా క్షణాలలో ఫోన్ కు సర్టిఫికెట్ పంపిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## నా రాజకీయ అభివృద్ధికి కొడంగల్ ప్రజలే కారణం




**ఆంధ్ర ప్రగతి మార్చి 30:**
కొడంగల్ అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఈరోజు తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు పాలించే శక్తిని ప్రసాదించింది కొడంగల్ ప్రజలే అని అన్నారు. కొందరికి అధికారం కోల్పోయినందుకు దుఃఖం ఉండవచ్చని, అలాంటి వారిని పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ పర్యటనలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

# సన్నబియ్యం
## పథకం ప్రారంభం



**ఆంధ్ర ప్రగతి మార్చి 30:** సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుందనిసీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీమంతులు తినే సన్నబియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు. ప్రతి రోజూ పేదలు తెల్ల అన్నం తినాలని కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయి 90 పైసలకే బియ్యం ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రారంభించిన పథకాన్ని దివంగత నందమూరి తారక రామారావు కూడా కొనసాగించారని గుర్తు చేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అన్న ఎన్టీఆర్ తీసుకొచ్చారని తెలిపారు. పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజా పంపిణీ విధానం ఉందన్నారు. ఏడు దశాబ్దాల క్రితమే పీడీఎస్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చిందని చెప్పారు. దొడ్డు బియ్యాన్ని ఇస్తే చాలా మంది తినడం లేదని, మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దొడ్డు బియ్యంతో ప్రతి సంవత్సరం రూ. 10 వేల కోట్ల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. పేదవాడు ప్రతి రోజూ సన్నబియ్యం తినాలనేదే తమ ఆలోచన అని చెప్పారు. సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుందన్నారు. పేదల కోసం సోనియా గాంధీ ఆహారభద్రతా చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. దేశంలో పేదల ఆకలిని తీర్చిన తల్లి సోనియమ్మ అని తెలిపారు. సన్న బియ్యం ఆలోచన గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా
# బీఆర్ఎస్‌దే విజయం



**ఆంధ్ర ప్రగతి మార్చి 30:**
కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినయోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 31 మార్చి 2025

# నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో ముందుండాలి

**-వైభవంగా "శ్రీ విశ్వావసు" నామ సంవత్సర "ఉగాది" వేడుకలు.**

**-జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డిలు.**












ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 30: రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం కష్టపడి సమన్వయంతో పని చేస్తే భవిష్యత్తులో నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితర ఉన్నతాధికారులు ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం పంచాంగ శ్రవణ కర్తలు ప్రవీణ్ కుమార్ శర్మ, శివకుమార్ శర్మల వారి ఉగాది పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శించిన నృత్యాలను తిలకించి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన తొలి ఉగాది పండుగ కావడంతో, తెలుగువారి సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవాలని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ఉగాది ఉత్సవాలను ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... రాష్ట్రంతో పాటు నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు, సిబ్బంది అంతా కలిసి ఒక కుటుంబంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది అధికారులను ఉగాది రోజున ఒకే వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత మాత్రం జిల్లా కలెక్టర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లల్లో సవ్యంగా ముందుకు సాగాలని ఉగాది సందర్భంగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని మంత్రులు తెలిపారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం కష్టపడి, సమన్వయంతో పని చేస్తే భవిష్యత్తులో నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారుల సహాయ సహకారాలు, ప్రజల ఆశీస్సులు అవసరమన్నారు. నంద్యాల జిల్లా పాడిపంటలతో, ప్రకృతి సహకారంతో అన్ని విధాల సమృద్ధిగా ఉందని, ఎక్కడా లేని విధంగా జిల్లాలో సహజ వనరులకు కొదవలేదని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి జిల్లా యంత్రాంగం సహకారం కావాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాలలో 39వది అయిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం... విశ్వాన్నే వశం చేసుకున్న శ్రీమన్నారాయణుడే అంటే ధనం... నంద్యాల జిల్లా ధనధాన్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవడంతోపాటు జిల్లా సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు, కవి సమ్మేళనం నిర్వహించిన పండితులను అభినందించారు. అధికారులందరూ సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి హాజరు కావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మనసుకు హత్తుకునే విధంగా అర్థవంతంగా నిర్వహించిన కవి సమ్మేళన పండితులైన గెలివి సహదేవుడు, గ్రందే నరేంద్ర, గంగుల నాగరాజు, ధోనిపూడి నరేష్, నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి, మహబూబ్ బాషా, అన్నం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, కిషోర్ కుమార్, శ్రీమతి రత్నలక్ష్మి, మద్దిలేటి, తొగట సురేష్ బాబులను కలెక్టర్, మంత్రులు అభినందిస్తూ శాలువలతో, వివిధ రకాల ఫలాలతో ఘనంగా సత్కరించారు. అలాగే విశిష్ట సేవలందించిన వ్యవసాయ రంగంలో పగిడాల వెంకటేశ్వర్లు, విద్యారంగంలో వైష్ణవ వెంకటరమణ, పరిశ్రమల రంగంలో గెలివి రామకృష్ణ, క్రీడారంగంలో ఎం. మల్లికార్జున, సామాజిక సేవా రంగంలో ఎస్.





నాగశేషులను కూడా ఘనంగా సత్కరించారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత నృత్య ప్రదర్శనకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి 20,000 రూపాయల నగదు పారితోషకాన్ని విద్యార్థులకు బహూకరించారు. ఈ వేడుకల్లో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డిఓ విశ్వనాథ్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడి పరిసరాలు పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.





**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం మార్చి 30:** నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల శ్రీశైలం నందు ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గుడి పరిసరాలు, భక్తుల కంపార్ట్మెంట్ లు, క్యూ లైన్, లడ్డు కౌంటర్ ,గుడి లోపల క్యూలైన్లు మొదలగు వాటిని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం శ్రీ విశ్వవసూ నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోని నంద్యాల జిల్లాలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని స్వామి అమ్మవార్లను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఆత్మకూరు సబ్ డివిజన్ డిఎస్పి రామంజి నాయక్ ,శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, పాల్గొన్నారు

## శ్రీశైలంలో ముగిసిన ఉగాది బ్రహ్మోత్సవాలు

**-అంకితభావంతో విధులు నిర్వహించిన సిబ్బంది కృషి అభినందనీయం.**

**-చివరి రోజు కన్నుల పండుగగా సాగిన రథోత్సవం.**

**-నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.**





**ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం మార్చి 30:** నంద్యాల జిల్లా శ్రీశైల మహా పుణ్యక్షేత్రం నందు జరుగుచున్న ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. బందోబస్తుకు వచ్చిన సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా విధులు నిర్వహించిన మీ కృషి అభినందనీయమని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు.
చివరి రోజు రథోత్సవం ఎలాంటి ఆటంకాలు లేకుండా కన్నుల పండుగగా జరిగిందని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాలలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశాంతంగా ఉగాది ఉత్సవాలు ముగించడం జరిగిందని, ఇందుకు కృషిచేసిన పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలియజేశారు. హెూంగార్డ్ స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో నిర్విరామంగా కృషి చేశారన్నారు.

## ముస్లింలకు పవనన్న రంజాన్ తోఫా పంపిణీ.



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 30:మహానంది మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లి, ఎం సీ ఫారం గ్రామాల్లో ముస్లిం ప్రజలకు పవనన్న రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. ఆదివారం జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం ప్రజలకు 30 కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పేరు మీద పవనన్న రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతినిత్యం పేదలకు చేదోడు వాదోడుగా, ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ, పేదలకు అండగా నిలుస్తున్నారని మండలంలోని ప్రజలు పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, మహేశ్వరయ్య, చక్రపాణి, శివ, మహేష్ బోణాసి ప్రసాద్, వేణు వెంకటేష్, శ్రీను, కళ్యాణ్,అలాగని మణి బాబు,చిన్న కుళాయి, వుసేనాలం తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో జీవించాలని బోధించినందుకా ఈ శిక్ష..?

**-పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతికి సంతాపం తెలిపారు ఇండియా పెంతే కోస్తూ దేవుని సంఘం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 30: ఆకస్మికంగా మృతి చెందిన హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిని జీర్ణించుకోలేని క్రైస్తవ లోకం పలు విధాలుగా సానుభూతి తెలుపుతూ అందులో భాగంగానే నంద్యాల ఎమ్మెస్ నగర్ ఇండియా పెంతే కోస్తు దేవుని సంఘంలో దైవజనులు రెవ డాక్టర్ జనమాల అన్నాస్ అయ్య ఆధ్వర్యంలో సంఘముగా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆదరణ కలగాలని రెండు నిమిషాలు మౌనంగా ప్రభువును ప్రార్థించి రాబోయే రోజుల్లో పాస్టర్లు సువార్తికులు విశ్వాసుల పై దాడులను అరికట్టాలని క్రైస్తవ పక్షాన దేవుడే పోరాటం చేయాలని క్రైస్తవులంతా ఐక్యత కలిగి ఈ లోకంలో జీవించాలని తన బిడ్డలను సాతాను చేతికి అప్పగించకుండా ప్రభువే కాపాడాలని ప్రభు సన్నిధిలో తమ హృదయాలతో ఆ దేవాది దేవుని సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# భౌతిక శాస్త్రవేత్త సర్ ఐజక్ న్యూటన్ సేవలు చిరస్మరణీయం

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 30: మార్చి 31 న భౌతిక శాస్త్రవేత్త సర్ ఐజక్ న్యూటన్ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణం సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో సర్ ఐజక్ న్యూటన్ వర్ధంతి వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారుప్రపంచం గర్వించదగ్గ ప్రముఖ శాస్త్రవేత్తలలో సర్ ఐజక్ న్యూటన్ ఒకరు. ఆయన పేరు చెప్పగానే వెంటనే స్పురణకు వచ్చేది భూమ్యాకర్షణ శక్తి. తోటలో కూర్చుని ఉండగా ఒక ఆపిల్ పండు చెట్టుమీద నుంచి నేలమీదికి రాలి పడింది. ఈ దృశ్యం ఎందుచేతనో న్యూటన్ మహాశయుని ఆకర్షించడమే కాదు, ఆలోచనలో పడేసింది. ఆపిల్పండు నేలమీదకే కింది వైపుగానే ఎందుకు రాలిపడాలి? పైకి ఎందుకు పోకూడదు? దీనికి కారణం ఏమిటి? కుడివైపుగాని, ఎడమవైపుగాని ఎందుకు పడలేదు అనే ప్రశ్నలు ఆయనను చుట్టుముట్టాయి. రాలి పడిన పండే కాదు, గాల్లోకి విసిరిన అన్ని వస్తువులు భూమివైపుకే ఎందుకు తిరిగి రావాలి? భూమికి ఉన్న శక్తి ఏమిటి? అని వేధించసాగాయి. ఈ ప్రశ్నలకు సమాధానమే భూమ్యాకర్షణ సిద్ధాంతం. భూమికే కాదు, గ్రహం, నక్షత్రం, ఇలాంటి వాటికి కూడా పరస్పర ఆకర్షించుకునే శక్తులు ఉంటాయని ఊహించాడు. ఈ ఊహే 'విశ్వగురుత్వాకర్షణ సిద్ధాంతం' అయింది. ఈ సిద్ధాంతం ప్రకారం ఈ విశ్వంలోని ప్రతీ వస్తువు, మరో వస్తువును ఆకర్షిస్తుంది. ఈ ఆకర్షణ ఆయా వస్తువుల ద్రవ్యరాశిని బట్టి పెరుగుతూ ఉంటుంది. ఆయా వస్తువుల మధ్యగల దూరాన్ని బట్టి తగ్గుతూ ఉంటుంది అని కనిపెట్టాడు. గణితం ప్రొఫెసర్ ఐజక్ బారో తో న్యూటన్ పనిచేయసాగాడు. న్యూటన్లో దాగివున్న అసాధారణ మైన మేధాసంపత్తిని గుర్తించి న్యూటన్కు 27ఏండ్లు ఉన్నప్పుడు బారో తన ప్రొఫెసర్ షిప్ను అప్పగించాడు. గణితంలో వీరి ప్రతిభకు గుర్తింపుగా ఆయనను 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ'గా ఎన్నుకున్నారు. సూర్యకాంతిలో ఏడు రంగులు ఉన్నాయని, ఆ ఏడురంగులు కలిస్తే మళ్ళీ ధవళకాంతి వస్తుందని న్యూటన్ ప్రయోగపూర్వకంగా నిరూపించాడు. భౌతిక, గణిత శాస్త్రాలకు సరికొత్త జవసత్వాలను అందించిన ఘనత కూడా న్యూటన్ మహాశయునికి దక్కుతుంది. కాంతి మీద ఆయన చేసిన పరిశోధనలు "ఆప్టిక్స్" పేరిట, మిగతా పరిశోధనలు 'ప్రిన్సిపియా' పేరిట పుస్తకాలుగా వెలువడ్డాయి. వృద్ధాప్యం మీద పడినా తన పరిశోధనలు ఆపలేదు. నేటి తరం శాస్త్రవేత్తలు, విద్యార్థులు న్యూటన్ గారిని స్పూర్తిగా తీసుకుని విద్యార్థులు పరిశోధనలు చేసి సమాజానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్రఫి కోరారు.

## మామిడి నాగరాజును పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 30: నంద్యాల పట్టణంలోని ఆర్య వైశ్య ప్రముఖులు, సీనియర్ టీడీపీ నాయకులు మామిడి నాగరాజును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా పరమార్శించారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డితో మామిడి నాగరాజు ఆరోగ్యంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆరా తీశారు. మామిడి నాగరాజు ఇంటికి వెళ్లి నాగరాజు, ఆయన సతీమణి, మాజీ కౌన్సిలర్ ఉషారాణితో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ లో మాట్లాడించారు. నాగరాజు ఆరోగ్యం జాగ్రత్త అని తెలిపి నాగరాజుతో ఫోన్ లో మాట్లాడించి, ఉషారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని ఎంపీ శబరి కి వివరించారు. ఎండాకాలం మొదలైంది నాగరాజు ఆరోగ్యం జాగ్రత్త అని ఎంపీ చెప్పారు.




## పాస్టర్ ప్రవీణ్ కు మద్దతుగా క్రైస్తవ సంఘాల నిరసన ర్యాలీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 30:** నంద్యాలలో అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఎస్పీజీ గ్రౌండ్ నందు సుమారు 3000 వేల మంది పాస్టర్లు సంఘ పెద్దలు విశ్వాసులతో హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల కుటుంబ ఆదరణ కొరకు పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల సంతాప సభ మరియు భారీ ర్యాలీ నిర్వహించారు. సంతాప సభలో పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మరణం వెనుక ఉన్న అనుమానాలపై దర్యాప్తును వేగవంతం చేసి నిజానిజాలను బయటికి తీయాలని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏప్రిల్ నుంచి ఉచితంగా ఐదు లక్షల బీమా..!




ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ మార్చి 30:
ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల పథకం 70 ఏళు దాటిన వృద్ధులు కూడా వర్తించనుంది. ఏప్రిల్ నుంచి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేయనుంది కేంద్ర ప్రభుత్వం.ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీం అమలు కానుంది. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫ్రీగా రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించనుంది. ఇందులో ఉచిత చికిత్సతో పాటు సర్జరీలు, మెడిసిన్ అందించనుంది. ఈ పథకం అమలుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు 416 నెట్వర్క్ ఆసుపత్రిలో కు తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు .కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఎన్నో ఆసుపత్రులు లింక్ అయి ఉన్నాయి. ప్రభుత్వం నేరుగా ఆస్పత్రులకు బిల్లు చెల్లిస్తుంది. అయితే దీనికి ముందుగా ఆయుష్మాన్ భారత్ యోజనాలలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ పథకం లబ్ధి పొందుతారు. అయితే ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అన్ని చికిత్సలు అందిస్తారు. కానీ కాస్మోటిక్ సర్జరీ, డెంటల్, ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్, ఒబెసిటీ, మానసిక సమస్యలకు మాత్రం చికిత్స అందించారు.ఈ పథకం ద్వారా ఏడాదికి ఐదు లక్షలు ఆరోగ్య బీమా అందిస్తారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన 2025 నిరుపేదకి కుటుంబాలకు 70 ఏళ్ళు దాటిన సీనియర్ సిటిజన్లో కూడా దీనికి అర్హులు. ఇది వరకు వయస్సు పెద్ద ఉన్నవారికి ఆరోగ్య బీమా ప్రైవేటు రంగాలు అవకాశం ఇచ్చేవి కావు.ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ యోజనలో భారత్ శాశ్వత నివాసితులై ఉన్నవారు మాత్రమే అర్హులు.సీనియర్ సిటిజెన్లు 70 ఏళ్ల పైబడిన వారు కూడా అర్హులు, వీళ్ళు కార్డు కలిగి ఉండాలి. ఆదాయం అర్బన్, రూరల్ ఏరియాలకు నిర్దేశిత ఆదాయ పరిమితిని మించి ఉండకూడదు.
ఆయుష్మాన్ భారత్ యోజన కార్డు కలిగి ఉంటే ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమాను పొందుతారు. ఉచిత చికిత్సలు పొందుతారు. ఉచితంగా మెడిసిన్స్ అందిస్తారు. ఎమర్జెన్సీ ఇతర సర్వీసులు కూడా పొందుతారు. ఇవన్నీ నిరుపేద కుటుంబాలకు వర్తిస్తాయి. మీరు కూడా ఈ ఆయుష్మాన్ భారత్ యోజన పొందాలంటే అధికారిక వెబ్సైటులో దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్కు ఓటీపీ వస్తుంది. అక్కడ మీ ఆధార్ కార్డు ఇతర వివరాలు నమోదు చేసి వెరిఫికేషన్ చేస్తే ఆధార్ కార్డు పొందుతారు.

# పేదరికం లేని సమాజం కోసమే పీ-4 కార్యక్రమం

గత వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేసింది. వైసీపీ హయాంలో దాదాపు 34 మంది భవన నిర్మాణ కార్మికులు అధికారికంగా చనిపోతే అనధికారికంగా వందమందికి పైగా చనిపోయారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి ఉంది కాబట్టే ఆ రోజు నిర్లక్ష్యానికి గురైన భవన నిర్మాణ కార్మికులను ఈ రోజు వేదికపై కూర్చొబెట్టాం. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు పని తీరుకు ఇదే నిదర్శనం. అందుకే అండగా నిలబడ్డాం
ఒక రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచన చేస్తే... ఒక నిజమైన నాయకుడు వచ్చే తరం కోసం ఆలోచన చేస్తాడు. చంద్రబాబు నాయుడు సమర్ధ నాయకుడు కాబట్టే ఆయనకు అండగా నిలబడ్డాము. ఆయన ఒక తరం కోసం కాదు రెండు మూడు తరాల కోసం ఆలోచిస్తారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక కార్మికుల జీవితాల్లో మార్పు వచ్చింది. ఆయన ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని బయటపడేయగల శక్తి ఎవరికీ సరిపోయేది కాదు. ఎదుగుతున్న క్రమంలో మంచి సలహా ఇచ్చేవారు ఉండాలి. అలా ఇస్తే యువత అద్భుతాలు చేస్తారు. ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు కాస్త ధైర్యం చెబితే చాలు.. వాళ్లకు కొండంత అండగా ఉంటుంది. మనమంతా చిన్నచిన్న గ్రామాల నుంచి వచ్చిన వాళ్లమే. మనకు అవసరమైనప్పుడు చిన్న మాట సాయమో, ధన సాయమో ఆశిస్తాం.. వ్యక్తులుగా కొందరు చేస్తూ ఉంటారు. అటువంటి పని ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టినందుకు ముఖ్యమంత్రి కి అభినందనలు.
ఉగాది పర్వదినం రోజు ఇలాంటి అద్భుత కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ఉగాది చారిత్రాత్మక రోజుగా నిలిచిపోతుంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతుండగా... మన రాష్ట్రంలో శ్రీ చంద్రబాబు గారి నేతృత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ గా రాష్ట్రం రూపుదిద్దుకుంటుంది. స్వర్ణాంధ్ర 2047 చేరుకునే దిశగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ-4 పథకం ఎంతో ఉపయోగపడుతుంది. శ్రీ నందమూరి తారక రామారావు గారి నుంచి ఇక్కడ వేదిక మీద ఆశీనులైన పెద్దలు అందరూ చిన్న స్థాయి నుంచి వచ్చినవారే. చంద్రబాబు నాయుడు సైతం చిన్న కుటుంబం నుంచే వచ్చారు. ఇక్కడ వేదిక మీద కూర్చొన్న శ్రీ మచ్చా ప్రకాశ్ తాను చదువుకోకపోయినా తన సోదరి చదువుకోవాలని మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తోంది... శ్రీ మచ్చా ప్రకాశ్ కూడా చదువుకోవాలని. సినిమాలో ఏదైనా సమస్యను రెండున్నర గంటల్లో పరిష్కారించవచ్చు. అయితే నిజ జీవితంలో అది సాధ్యం కాదు. ఒక విజనరీ నాయకుడు పూనుకుంటే పథకం ఎంత అద్భుతంగా ఉంటుందో ఇదే నిదర్శనం. ఈ పథకాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లగలిగితే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చున"ని అన్నారు.

## రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 30:
నంద్యాలలోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆదివారం పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా , సొంత నిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్న మంత్రి ఫరూక్. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణం పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు. తద్వార నంద్యాల నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మరింత ప్రత్యేకమైంది. ఈ తోఫాలో ఒక నెలకు సరిపడా 10 రకాల నిత్యావసర సరుకులు ఉండగా, వేలాది మంది లబ్ధిదారులకు అందజేయడం ద్వార రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కుటుంబం ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వు నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాలలో ముందస్తుగా జరిగిన రంజాన్ వేడుకలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 30:** నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శనివారము రంజాన్ వేడుకలను జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ "పవిత్రదేవ గ్రంధం ఖురాను అవతరించినది. రంజాన్ మాసంలోనే ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు సంస్కృతి వికాసానికి దోహదం చేసూ ఉన్నాయి అని తెలియజేశారు. పాఠశాల చిన్నారులు ముస్లిం సాంప్రదాయ వస్త్రధారణలలో వచ్చి అందరికి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలి.

### -సీఐ శ్రీనివాసులు రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 30:** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది పోలీస్ స్టేషన్లో మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహానంది పుణ్యక్షేత్రానికి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల దైవదర్శనానికి వచ్చే కన్నడ భక్తులకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులతో మర్యాదగా మెలగాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ, భక్తులకు శులభ దర్శనం అయ్యేందుకు కోసం,విధిని విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా పాటించాలని సూచించారు. అనంతరం పలు సలహా, సూచనలు చేశారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు పవనన్న రంజాన్ తోఫా పంపిణీ.




**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 30:** మహానంది మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లి, ఎం సీ ఫారం గ్రామాల్లో ముస్లిం ప్రజలకు పవనన్న రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. ఆదివారం జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం ప్రజలకు 30 కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పేరు మీద పవనన్న రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతినిత్యం పేదలకు చేదోడు వాదోడుగా, ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ, పేదలకు అండగా నిలుస్తున్నారని మండలంలోని ప్రజలు పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, మహేశ్వరయ్య, చక్రపాణి, శివ, మహేష్ బోణాసి ప్రసాద్, వేణు వెంకటేష్, శ్రీను, కళ్యాణ్,అలాగని మణి బాబు,చిన్న కుళాయి, వుసేనాలం తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై వరుసగా రెండో ఓటమి



గువాహటి: ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన పోరులో రాజస్థాన్ రాయల్స్ పట్టు వదల్లేదు. నితీశ్ రాణా (36 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 81) అదిరే ఆటకు.. స్పిన్నర్ వనిందు హసరంగ (4/35) మ్యాజిక్ బంతులు తోడవ్వడంతో ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో గట్టెక్కింది. దీంతో ఆడిన మూడో మ్యాచ్‌లో రాజస్థాన్ బోణీ చేయగా.. చెన్నైకిది వరుసగా రెండో ఓటమి. ముందుగా రాజస్థాన్ 20 ఓవర్లలో 182/9 స్కోరు చేసింది. రియాన్ పరాగ్ (28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) రాణించాడు. నూర్, పథిరన, ఖలీల్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 176/6 స్కోరుకే పరిమితమైంది. ఫామ్‌లో ఉన్న రచిన్ డకౌట్ కాగా, కెప్టెన్ రుతురాజ్ (63) ఆదుకునే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ రాహుల్ త్రిపాఠి (23)తో కలిసి రుతురాజ్ రెండో వికెట్‌కు 46 రన్స్ జోడించాడు. శివమ్ దూబే (18), విజయ్ శంకర్ (9) విఫలంకాగా కీలక సమయంలో రుతురాజ్‌ను హసరంగ దెబ్బతీశాడు. ఈ దశలో జడేజా (32 నాటౌట్)-ధోనీ (16) గెలిపించే ప్రయత్నం చేశారు. అయితే ఆఖరి ఓవర్‌లో విజయానికి 20 రన్స్ అవసరమవగా.. తొలి బంతికే ధోనీ అవుటవడంతో చెన్నై ఆశలు వదులుకుంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రాణా నిలిచాడు.నితీశ్ రాణాదే జోరు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. పేస్, స్పిన్ ఏదైనా బంతి బౌండరీ ఆవలే అన్నట్టుగా అతడి ఆటతీరు సాగింది. తను క్రీజులో ఉన్నంతసేపు 200 స్కోరు కూడా సులువే అనిపించింది. అయితే సరైన సమయంలో పుంజుకున్న చెన్నై బౌలర్లు డెత్ ఓవర్లలో కట్టడి చేశారు. కెప్టెన్ పరాగ్ సైతం వేగంగా ఆడే ప్రయత్నం చేయగా మిగతా బ్యాటర్లు పెద్దగా సహకరించలేదు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ జైస్వాల్ (4)ను పేసర్ ఖలీల్ అవుట్ చేశాడు. ఆ తర్వాత శాంసన్ (20)తో కలిసి రాణా రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 82 రన్స్ జత చేశాడు. ఒవర్టన్‌ను లక్ష్యంగా చేసుకుని నాలుగో ఓవర్‌లో 4,4,6తో 16 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనే అశ్విన్‌ను బాదేస్తూ వరుసగా 6,6,4తో అదుర్స్ అనిపించాడు. ఇక ఖలీల్ ఓవర్‌లో 4,4,6 సాధించడంతో పవర్‌ప్లేలో జట్టు స్కోరు 79/1తో నిలిచింది. రాణా కూడా 21 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. అయితే చెన్నై తరుపుముక్క స్పిన్నర్ నూర్ తన తొలి ఓవర్‌లోనే శాంసన్‌ను అవుట్ చేసి రిలీఫ్‌నిచ్చాడు. ఆర్ఆర్ స్కోరు 11వ ఓవర్‌లోనే వంద దాటింది. మరోవైపు రాణా అశ్విన్ ఓవర్‌లో వరుసగా 6,4 బాది వెంటనే అవుటవడంతో మూడో వికెట్‌కు పరాగ్‌తో 38 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత సీఎస్‌కే బౌలర్లు ఆధిపత్యం చూపి వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ పరుగులను కట్టడి చేశారు. పరాగ్ ఉన్న కాసేపు బ్యాట్ ఝుళిపించినా పథిరన యార్కర్‌కు బౌల్డ్ కాగా, హెట్‌మయెర్ (19) భారీ షాట్లు ఆడలేకపోయాడు.

## వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..



రాజస్థాన్ రాయల్స్ – చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్ధకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.

........

## ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి

### హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన



ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళ్లు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్టు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవసరం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయగలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.

# విశాఖలో చిత్తుగా ఓడిన సన్ రైజర్స్...

## చితకబాదిన డీసీ బ్యాటర్లు



విశాఖపట్నంలో ఈ సాయంత్రం జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం చవిచూసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ 7 వికెట్ల తేడాతో ఓటమిని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్ఆర్ హెచ్ కనీసం పూర్తి ఓవర్లు కూడా ఆడలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ధాటికి 18.4 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌట్ అయింది. స్టార్క్ ఐదు వికెట్లు తీసి సన్ రైజర్స్ ను కోలుకోలేని దెబ్బకొట్టాడు. మిడిలార్డర్ లో అనికేత్ వర్మ పోరాడబట్టి హైదరాబాద్ టీమ్ కు ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. అనికేత్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులతో 74 పరుగులు చేశాడు. ఇక, కష్ట సాధ్యం కాని లక్ష్యఛేదనకు బరిలో దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ పరుగుల మోత మోగించింది. 164 పరుగుల లక్ష్యాన్ని డీసీ 16 ఓవర్లలో 3 వికెట్లకు ఛేదించింది. ఓపెనర్లు జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ (38), ఫాఫ్ డుప్లెసిస్ (50) తొలి వికెట్ కు 81 పరుగులు జోడించి శుభారంభం అందించారు. వీరిద్దరూ అవుటైన తర్వాత అభిషేక్ పోరెల్ (34 నాటౌట్), ట్రిస్టాన్ స్టబ్స్ (21 నాటౌట్) మిగతా పని పూర్తి చేశారు. కేఎల్ రాహుల్ 15 పరుగులు చేసి అవుటయ్యాడు. సన్ రైజర్స్ బౌలర్లలో లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ 3 వికెట్లతో రాణించాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్, మహ్మద్ షమీ ఘోరంగా విఫలమయ్యారు. కమిన్స్, షమీ బౌలింగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు భారీ షాట్లతో బెంబేలెత్తించారు. షమీ 3 ఓవర్లలో 31 పరుగులు ఇవ్వగా, కమిన్స్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించుకున్నాడు.

## వొడాఫోన్ ఐడియాలో మరింత పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వాటా

రుణ భారంతో కుదేలైన మొబైల్ టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా (విఐ)లో వాటాను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే కంపెనీలో 22.6 శాతం వాటాతో ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా ఉండగా, కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనుంది. ఈ క్రమంలో ప్రభుత్వం దాదాపు రూ.37 వేల కోట్ల విలువైన షేర్లను సొంతం చేసుకోనుంది. దీంతో కంపెనీలో ప్రభుత్వ వాటా 48.99 శాతానికి బలపడనున్నట్లు వొడాఫోన్ ఐడియా తాజాగా పేర్కొంది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ప్రభుత్వం వెల్లడించింది. సెప్టెంబర్ 2021 టెలికాం రంగ సంస్కరణలు, మద్దతు ప్యాకేజీకి అనుగుణంగా వేలం బకాయిలను ఈక్విటీ షేర్లుగా మార్చుకునేందుకు నిర్ణయించినట్లు టెలికాం మంత్రిత్వ శాఖ ఫైలింగ్‌లో వెల్లడించింది.

## జిరాక్స్ షాపు నిర్వహకుడికి రూ.36.19 లక్షల జీఎస్‌టీ నోటీసు .. ?



ఒక చిన్న జిరాక్స్ షాపు నిర్వాహకుడికి ఏకంగా రూ.39.19 లక్షలు చెల్లించాలంటూ జీఎస్టీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశమైంది. నోటీసు అందుకున్న వ్యక్తి ఆందోళనతో అధికారులను సంప్రదించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

విషయంలోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం భరణికం గ్రామానికి చెందిన ఎ. హరికృష్ణ, అదే మండలం వెంకటాపురం గ్రామంలో జిరాక్స్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అతనికి ఇటీవల ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం నుంచి నోటీసు అందింది. అందులో మీరు ఒంగోలులో నడిపిన హనుమాన్ ట్రేడర్స్ కు సంబంధించి రూ.36.19 లక్షల జీఎస్టీ బకాయిలు ఉన్నాయని, వెంటనే చెల్లించకపోతే మీ పేరు మీద ఉన్న 15 సెంట్ల స్థలాన్ని బహిరంగ వేలం వేస్తామని పేర్కొన్నారు. ఈ నోటీసుతో షాక్ తిన్న హరికృష్ణ, శ్రీకాకుళంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ అధికారులను కలిసి తాను ఒంగోలులో ఎటువంటి వ్యాపారం చేయలేదని వివరించాడు. తాను ఒంగోలులో 2008 నుంచి 2015 వరకు ఒక బార్ అండ్ రెస్టారెంట్ లో ఉద్యోగిగా పని చేసినట్లు తెలిపాడు. దీంతో అధికారులు విచారణ చేపట్టగా, హరికృష్ణ పేరు మీద ఒంగోలులో 2018లో తుక్కు వ్యాపారం చేసేందుకు హనుమాన్ ట్రేడర్స్ పేరుతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసి, దాన్ని 2019లో మూసివేసినట్లు గుర్తించారు. ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగ్గొట్టేందుకు హరికృష్ణ పేరు మీద వ్యాపారం నెలకొల్పి మోసం చేసినట్లు

# సన్‌రైజర్స్, హెచ్‌సీఏ మధ్య ఈ-మెయిల్స్ వివాదం

**పాసుల కోసం హెచ్‌సీఏ బ్లాక్‌మెయిల్ చేస్తోందన్న రైజర్స్**

**ఎస్ఆర్‌హెచ్ అభియోగాలను తోసిపుచ్చిన హెచ్‌సీఏ**

**ఒక బాక్సులో 50 టిక్కెట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్న**

హైదరాబాద్ :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అదనపు కాంప్లిమెంటరీ పాసుల కోసం తమను బెదిరిస్తోందని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యం ఆరోపించడం దుమారం రేపుతోంది. హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యుల తీరు మారకపోతే తాము హైదరాబాద్ నుంచి వేదిక తరలిస్తామని హెచ్‌సీఏలోని ప్రధాన అధికారికి ఎస్ఆర్‌హెచ్ ఈ-మెయిల్ ద్వారా హెచ్చరించినట్టు తెలుస్తోంది. అయితే తమకు ఎస్ఆర్‌హెచ్ నుంచి ఎలాంటి మెయిల్ రాలేదని హెచ్‌సీఏ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఎస్ఆర్‌హెచ్ అభియోగాలను కూడా తోసిపుచ్చింది. అసలు ఈ వివాదం ఎలా మొదలైందన్న దానిపై పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ఉప్పల్ స్టేడియంలో మొత్తం కార్పొరేట్ బాక్సుల సంఖ్య 58. ఇందులో ఒక్కో బాక్సులో అధికారికంగా 20 టిక్కెట్లు జారీ చేస్తారు. కొన్ని సందర్భాల్లో అనధికారికంగా మరో 5 నుంచి 10 టిక్కెట్లు కూడా ముద్రిస్తారని సమాచారం. ఒప్పందం ప్రకారం స్టేడియం మొత్తం సీటింగ్ సామర్థ్యంలో 10 శాతం (3,900) కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు ఎస్ఆర్‌హెచ్ ఇవ్వాలి. ఇందులో నుంచి హెచ్‌సీఏ తమ క్లబ్‌లకు 2,832 టిక్కెట్లు ఇస్తుంది. మిగిలినవి వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బందోబస్తు నిర్వహించే పోలీసులకు, సీఎంఓ, మంత్రులు, రాజకీయ ప్రముఖులకు హెచ్‌సీఏ ఇస్తుందని సమాచారం. భారత జట్టు ఆడే మ్యాచ్‌లకు స్టేడియంలోని మొత్తం టిక్కెట్లు హెచ్‌సీఏ ఆధీనంలోనే ఉంటాయి కాబట్టి కాంప్లిమెంటరీ పాసుల పంపకాలు సాఫీగానే జరుగు తాయి. ఐపీఎల్‌కొచ్చేసరికి స్టేడియాన్ని ఎస్ఆర్‌హెచ్‌కు అద్దెకు ఇస్తుంది కాబట్టి ఏర్పాట్లు మొదలు టిక్కెట్ల వ్యవహారం మొత్తం ఆ జట్టు యాజమాన్యం చేతిలోనే ఉంటుంది. అయితే, పదేళ్లుగా లేని సమస్య ఇప్పుడు ఉత్పన్నమవడానికి కారణం ఎఫ్12-ఎ బాక్సు టిక్కెట్ల వద్దే మొదలైందని తెలుస్తోంది.

అసలు హెచ్‌సీఏకి ఇచ్చేవి కాకుండా ఎస్ఆర్‌హెచ్ ఎన్ని కాంప్లిమెంటరీ పాసులు జారీ చేస్తోంది.. ఎన్ని టిక్కెట్లను అమ్మకానికి పెడుతుందనే దానికి లెక్కా పత్రం లేకపోవడం చర్చనీయాంశమైంది. ఎస్ఆర్‌హెచ్ సోషల్ మీడియా ఖాతాల్లో తప్ప టిక్కెట్ల విక్రయం గురించి ఆ జట్టు యాజమాన్యం ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం అభిమానులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. మ్యాచ్ టిక్కెట్ల ధరలను కూడా డిమాండ్‌ను బట్టి ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో విధంగా నిర్ణయిస్తున్నారని, టిక్కెట్ ?రేట్‌ల పట్ల ఆఖరికి ఎస్ఆర్‌హెచ్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కూడా సమాచారం ఇవ్వడం లేదని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి కొత్త యాప్‌లో టిక్కెట్లు విక్రయించడం, వాటి అమ్మకాలపై సమాచారం ఇవ్వకపోవడంపై కూడా అభిమానులు విమర్శలు కురిపిస్తున్నారు. ఇకపోతే స్టేడియంలోని కొన్ని స్టాండ్లలో టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లిన వారికి సీట్లు కూడా దొరకడం లేదని, సామర్థ్యానికి మించి టిక్కెట్లు విక్రయిస్తున్నారని, సదుపాయాలు కూడా బాగా లేవన్న ఆరోపణలు వస్తున్నాయి. మొత్తంగా హెచ్‌సీఏ-ఎసఆర్‌హెచ్ మధ్య మొదలైన కాంప్లిమెంటరీ పాసుల వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి.

# విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ పాన్ ఇండియా సినిమా



హిట్లు, ఫట్లతో సంబంధం లేకుండా దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాలను అభిమానించే సినీ ప్రియులు ఎంతో మంది ఉన్నారు. ఆయన సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి విడుదలయ్యేంత వరకు అభిమానులు ఎదురు చూస్తుంటారు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు ఫ్లాప్ అయిన తర్వాత ఆయన సినిమాల గురించి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఇప్పుడు ఆయన ఫ్యాన్స్ లో జోష్ నింపే అప్డేడ్ వచ్చింది. తమిళ స్టార్ విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్నాయి. ఆ వార్తలు నిజమయ్యాయి. దీనికి సంబంధించిన అఫీషియల్ అప్డేడ్ ఇప్పుడు వచ్చింది. విజయ్ సేతుపతితో సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రొడక్షన్ హౌస్ 'పూరి కనెక్ట్స్' ప్రకటించింది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## నవ్వులు పూయిస్తున్న యాంకర్ ప్రదీప్ మాచిరాజు
# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్




యాంకర్ ప్రదీప్ మాచిరాజు '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో హీరోగా మారిన విషయం తెలిసిందే. ఈ మూవీ పర్వాలేదనిపించగా... ఇప్పుడు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే రెండో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా మేకర్స్ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది.ట్రైలర్ చూస్తుంటే ఓ సివిల్ ఇంజనీర్ ఒక పల్లెటూరికి ఓ ప్రాజెక్టు పని మీద వెళతాడు. అక్కడ తాపీ పని వాళ్లతో, ఆ ఊరి వాళ్లతో ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు అనేది చూపించారు. అలాగే ఆ ఊర్లో ఒకే ఒక్క అమ్మాయి ఉండటం, ఆ అమ్మాయితో హీరోకి లవ్, పెళ్లి వంటి ఆసక్తికర కథనంతో సినిమా ఉండబోతుందని తెలుస్తుంది.జబర్దస్త్ కామెడీ షోతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్స్ నితిన్, భరత్‌ల దర్శకత్వంలో, మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కింది. ప్రదీప్ సరసన దీపికా పిల్లి హీరోయిన్‌గా నటించారు. రధన్ సంగీతం అందించారు.



# పద్మభూషణ్ సరైన సమయంలో వచ్చిందనుకుంటున్నా

సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఈ పురస్కారంపై బాలకృష్ణ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదిత్య 369 చిత్రం ఏప్రిల్ 4న పునః విడుదల కానున్న సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. చిత్ర పరిశ్రమలో నటుడిగా, రాజకీయాల్లో శాసనసభ్యుడిగా, ఓటీటీ వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్న బాలకృష్ణ అనేక విషయాలను ఈ సందర్భంగా వివరించారు. పద్మభూషణ్ పురస్కారం ఆలస్యంగా వచ్చిందని చాలామంది అంటున్నారని, కానీ సరైన సమయానికే వచ్చిందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నానని ఆయన అన్నారు. ఆదిత్య 369 లాంటి సినిమాను రూపొందించాలని చాలామంది ప్రయత్నించారని, కొన్ని ప్రారంభించకుండానే ఆగిపోయాయని తెలిపారు. మరికొన్ని ఈ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయాయని చెప్పారు. తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటారని, అందుకే ఆదిత్య 369 లాంటి చిత్రాన్ని అందించగలిగామని పేర్కొన్నారు.

# దేవాలయాలకు వెళ్లినప్పుడు సంప్రదాయ దుస్తులు ధరించాలి




దేశ వ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆలయాల్లో సంప్రదాయ వస్త్రధారణ ఆవశ్యకతపై సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫ్యాషన్ పై ఎంతో దృష్టి పెట్టే రకుల్... ఆధ్యాత్మిక ప్రదేశాలలో ఉన్నప్పుడు సరైన వస్త్రాలను ధరించాలని చెప్పింది. ల్యాక్మే ఫ్యాషన్ వీక్ లో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. పబ్లిక్ ఫిగర్ గా మనం ఏది చేసినా బాధ్యతాయుతంగా చేయాలనేది తన అభిప్రాయమని రకుల్ తెలిపింది. ఫ్యాషన్ విషయానికి వస్తే సందర్భాన్ని బట్టి మన డ్రెస్సింగ్ ఉండాలని చెప్పింది. దేవాలయానికి వెళితే దానికి తగ్గట్టుగా సాంప్రదాయ వస్త్రధారణ ఉండాలని తెలిపింది. జిమ్ కు వెళ్లినప్పుడు వర్కౌట్లకు వీలుగా డ్రెస్సింగ్ వేసుకోవాలని, డిన్నర్ కు వెళ్లినప్పుడు ఆ సందర్భానికి తగ్గట్టుగా డ్రెస్ వేసుకోవాలని సూచించింది. సందర్భానికి అనుగుణంగా పరిధికి లోబడి వస్త్రధారణ ఉండాలని చెప్పింది. ముంబైలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయంలో వస్త్రధారణకు సంబంధించి ఈ జనవరిలో డ్రెస్ కోడ్ ను అమల్లోకి తెచ్చారు. పొట్టి దుస్తులు, మన శరీరాకృతి కనిపింటే వస్త్రాలను నిషేధించారు. భారతీయ సంప్రదాయ వస్త్రాలను మాత్రమే ధరించి ఆలయానికి రావాలని ఆలయ ట్రస్ట్ తెలిపింది. దక్షిణాదిన ఇప్పటికే ఈ డ్రెస్ కోడ్ ను ఆలయాలు అమలు చేస్తున్నాయి.

# 'సర్దార్ 2' కార్తి నట విశ్వరూపం...



2022లో కార్తి హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా 'సర్దార్ 2' వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'ప్రోలాగ్' పేరిట ఓ వీడియోను విడుదల చేశారు. ప్రముఖ నటుడు ఎస్‌జే సూర్యను ప్రతినాయకుడిగా పరిచయం చేస్తూ ఈ వీడియోను పంచుకున్నారు. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. కార్తి సరసన హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు.

# హ్యాండ్ బ్యాగ్ ధర రూ. 3.20లక్షలు



అందానికి అందం ప్రతిభతో పూజా హెగ్డే దశాబ్దం పైగానే కెరీర్ బండిని సజావుగా సాగించింది. ఇటీవల కొన్ని అవకాశాలు చేజారుతున్నా కానీ, తిరిగి కంబ్యాక్ అవుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. పూజా నటించిన యాక్షన్ డ్రామా దేవా (షాహిద్) ఓటీటీలో స్ట్రీమింగుకి వచ్చింది. ఇంతలోనే ప్రచారంలో బిజీగా ఉన్న పూజా ఇదిగో ఇలా కొత్త లుక్కుతో నెటిజనులను కవ్వించింది. ఈసారి ఫ్లోరల్ బొటానిక్ ప్రింటెడ్ గౌనులో బుట్ట బొమ్మ ప్రత్యక్షమైంది. ఇది సమ్మర్ స్పెషల్ డ్రెస్. గింగ్‌హామ్ ప్రింట్ తో 1930ల నుండి జెంజ్ ఫ్యాషన్‌వాదుల్లో చర్చగా మారిన వింటేజ్ లుక్ ఇది, ఎ-లిస్టర్ పూజా హెగ్డే ఈ ఎంపిక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా పూజా అందమైన మినీ డ్రెస్‌ను స్టైల్ చేసిన విధానం ఆకట్టుకుంటోంది. ఇక ఈ డ్రెస్ లో పూజా టోన్డ్ బాడీ అందంగా ఎలివేట్ అవుతోంది. ఇక ఈ మినీ డ్రెస్‌లో పూజా భంగిమలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పూజా హెగ్డే తన తాజా పార్టీ లుక్ స్నాప్‌లను ఇన్‌స్టాలో అందంగా పోస్ట్ చేసింది. ఈ డ్రెస్‌లో అల్టిమేట్ ఐటీ-గర్ల్ వైబ్‌ను వైరల్ చేసింది. మినీ డ్రెస్ ని ఎలివేట్ చేస్తూ టాప్ యాంగిల్ షాట్‌లతో ఫోటోషూట్ ఆద్యంతం రక్తి కట్టించింది. పూజా పర్ఫెక్ట్ గింగమ్ మినీ డ్రెస్ తో రూ. 3,19,000 విలువైన ప్రాడా బ్యాగ్ ని ధరించి కనిపించింది. ఈ లుక్ కోసం పూజా హెగ్డే తెల్లటి సాక్స్ తో బ్లాక్ లోఫర్స్ ని ధరించింది. పూజా ప్రస్తుతం దళపతి విజయ్ సరసన జననాయగన్ చిత్రంలో నటిస్తోంది. రెట్రో, కాంచన 4 లాంటి చిత్రాల్లోను పూజా అవకాశాలు అందుకుంది. ఓ హిందీ చిత్రంలోను నటిస్తోంది.

# మాస్ సాంగ్ తో నందమూరి హీరో..!




ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా చుక్కల చీర అంటూ ఒక మాస్ సాంగ్ రిలీజ్ చేశారు. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. మాస్ సినిమాకు సాంగ్ తో ఇంకాస్త మాస్ అప్పీల్ వచ్చేలా చేశారు. ఈ సాంగ్ లో కళ్యాణ్ రామ్ లుక్, డ్యాన్స్ ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇచ్చేలా ఉన్నాయి. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఒక తల్లి కొడుకుల కథగా వస్తుంది.కళ్యాణ్ రామ్ తన ప్రతి సినిమాతో కొత్త అటెంప్ట్ చేస్తుంటాడు. ఫలితాలతో సంబంధం లేకుండా అతని ప్రయత్నాలు ఉంటాయి. అందులో భాగంగానే ఒక మంచి మాస్ యాక్షన్ కథ విత్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాగా అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో వస్తున్నాడు. సినిమా పట్ల కళ్యాణ్ రామ్ కు ఉన్న అంకితభావం ఏంటన్నది చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అర్జున్ సన్నాఫ్ విజయంతి సినిమా విషయంలో కూడా కళ్యాణ్ రామ్ చాలా కమిటెడ్ గా పనిచేస్తున్నారని తెలుస్తుంది.ఈ సినిమాను అశోక క్రియేషన్స్, ఎన్ టీ ఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో ముప్ప అశోక్ వర్ధన్, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా డిక్లేర్ చేయలేదు. కళ్యాణ్ రామ్ ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. సినిమా నుంచి ప్రమోషనల్ కంటెంట్ కూడా ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది కాబట్టి అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో కళ్యాణ్ రామ్ సూపర్ హిట్ అందుకుంటాడేమో చూడాలి. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా కూడా కళ్యాణ్ రామ్ ప్రతి సినిమాకు చాలా కష్టపడుతుంటాడు. ఈ సినిమాలో కూడా యాక్షన్ పార్ట్ కోసం రిస్కీ సీన్స్ చేశారని తెలుస్తుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆఫ్టర్ లాంగ్ టైం విజయశాంతి ఫైట్స్ కూడా ఫ్యాన్స్ కి సూపర్ కిక్ ఇస్తాయని అంటున్నారు.